బాబు జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

అత్తాపూర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఆదివారం ఆరాంఘర్ చౌరస్తాలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అర్చన జయప్రకాష్, వివిధ పార్టీల నాయకులు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ దేశం కోసం జగ్జీవన్‌రామ్ చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో చైర్మన్ దాసరి రమేష్, వైస్‌చైర్మన్ నందిగామ నర్సింహ, ప్రధాన కార్యదర్శి మంగళారం శ్రీనివాస్, కోశాధికారి వెలుగు చెరువు మహేందర్, ఉప కోశాధికారి ఎడ్లకాడి చంద్రశేఖర్, సూర్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

నగరంలో భానుడి భగభగలు

చల్లని మెట్రో వైపు జనం చూపు!

హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త):

రాజధానిలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతుండటంతో నగరవాసులు బెంబేలెత్తుతున్నారు. మార్చినెల ప్రారంభం నుండే ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతుండటంతో బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం ఏప్రిల్ మాసం మొదటి రోజు నుండే ఎండలు మండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులు చల్లని ఏసీ ప్రయాణాన్ని ఇచ్చే మెట్రో రైళ్లను ఆశయిస్తున్నారు.రికార్డు స్థాయిలో ప్రయాణికుల సంఖ్య:ఎండల దెబ్బకు సాధారణంగా రోజుకు 4.60 లక్షల నుండి 4.80 లక్షల వరకు ఉండే మెట్రో ప్రయాణికుల సంఖ్య, ప్రస్తుతం 5 లక్షల పై చిలుకు మార్కును దాటింది. రానున్న రోజుల్లో ఎండలు ఇంకా ముదిరితే ఈ సంఖ్య 6 లక్షలకు చేరుకోవచ్చని మెట్రో అధికారులు అంచనా వేస్తున్నారు.

కారిడార్లలో విపరీతమైన రద్దీ

ఎల్బీనగర్ మియాపూర్, నాగోల్ రాయదుర్గం వంటి ప్రధాన కారిడార్లలో రద్దీ అత్యధికంగా ఉంటోంది. ముఖ్యంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉన్న ఉక్కపోతను తట్టుకోలేక చాలామంది ప్రయాణికులు మెట్రో వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల పీక్ అవర్స్‌లో రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి.

ప్రయాణికుల డిమాండ్:

అమీర్‌పేట్ వంటి ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో రద్దీని దృష్టిలో ఉంచుకుని, పీక్ అవర్స్‌లో ప్రతి 3 నిమిషాలకు ఒక రైలు నడపాలని ప్రయాణికులు మెట్రో యాజమాన్యాన్ని కోరుతున్నారు. ప్రయాణం సుఖవంతంగా ఉన్నప్పటికీ, రద్దీని తగ్గించేలా నర్వీసులను పెంచాలని వారు అభిప్రాయపడుతున్నారు.

ఎంఐఎం ఘాన్సీబజార్ డివిజన్ అధ్యక్షుడు అరెస్ట్

చార్మినార్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

జిహెచ్ఎంసి అధికారుల విధులకు ఆటంకం కలిగించినందుకు, పోలీస్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ మీర్జా రెహ్మత్ బేగ్, మాజీ కార్పొరేటర్ మహ్మద్ గౌస్‌పై హుస్సేనీ ఆలం పోలీసులు కేసు నమోదు చేశారు.ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు కథనం ప్రకారం...ఈ నెల 4వ తేదీ శనివారం జిహెచ్ఎంసి అధికారులు పాతబస్తీ ముర్గీచౌక్‌లోని క్లాక్ టవర్ వద్ద ఉన్న డబ్బాలను కూల్చివేశారు.

ఎమ్మెల్సీ మీర్జా రెహ్మత్‌బేగ్, మాజీ కార్పొరేటర్ మహ్మద్‌గౌస్ జిహెచ్ఎంసి అధికారుల విధులకు ఆటంకం కలిగించినందుకు, పోలీసులపై దురుసుగా ప్రవర్తించినందుకు హుస్సేనీ ఆలం పోలీసులు వారిద్దరిపై కేసులు నమోదు చేశారు.

కాగా కూల్చివేసే సమయంలో విధి నిర్వాహణలో ఉన్న కానిస్టేబుల్‌పై దాడి చేసినందుకు, జిహెచ్ఎంసి అధికారుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఘాన్సీ బజార్ డివిజన్ ఎంఐఎం ఇంఛార్జి మహ్మద్ సాహిల్ అక్బర్‌ను ఆదివారం హుస్సేనీఆలం పోలీసులు అరెస్ట్ చేశారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

రూ.30 వేల నగదు , 6 మొబైల్స్ స్వాధీనం

కొంపల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట రాయుళ్లపై ఎస్ఓటి పోలీసులు దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రగతినగర్ మిథిలా నగర్ ప్రాంతంలోని ఓ అపార్ట్మెంట్‌లో ఫ్లాట్ నెంబర్ 302లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతూ బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు ఎస్ఓటి పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారంపై వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. సి. సందీప్‌రెడ్డి (36), ఎం.ప్రశాంత్‌రెడ్డి (45) ఎం.నారాయణరెడ్డి (50), డి.మహేష్ కుమార్ (34), జి.ఆదిరెడ్డి(28), జి.మురళీకృష్ణ(42)లను అదుపులోకి తీసుకుని బాచుపల్లి పోలీసులకు అప్పగించారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.30,350 నగదు, 6 సెల్‌ఫోన్లను పోలీసులుస్వాధీనం చేసుకున్నారు.

ఉప్పల్‌లో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ సందడి..!

సందడి చేసిన మహేష్‌బాబు కూతురు

* తరలివచ్చిన అభిమానులు
* పటిష్ట బందోబస్తు

ఉప్పల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌తో స్టేడియం బయట కోలాహలం నెలకొంది.ఆదివారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్, లక్నో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ కోసం మధ్యాహ్నం 12 గంటల నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు స్టేడియం లోపలికి రావడం ప్రారంభించారు. మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభ సమయానికి ప్రేక్షకులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి గంట తర్వాత పూర్తిస్థాయిలో నిండిపోయింది. స్టేడియం లోపల మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయగా, స్టేడియంలోకి వచ్చే దారులను పోలీసులు మూసివేసి టిక్కెట్లు ఉన్న వారినే లోపలికి అనుమతించారు. క్రీడాకారులు పెవిలియన్‌కు వచే ్చ సమయంలో ఫోటోలు తీసేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పోలీసులు పట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఐపిఎల్ మ్యాచ్‌తో ఉప్పల్‌లో సందడి :

ఐపిఎల్ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు అధికంగా తరలిరావడంతో గ్యాలరీలు నిండిపోయాయి. అధికశాతం మంది కాంప్లమెంటరీ పాసుల కోసమే తంటాలు పడ్డారు. కేవలం తక్కువ రేటు ఉన్న టిక్కెట్లకు మాత్రమే డిమాండ్ ఉండగా, అధిక రేట్లు ఉన్న టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపలేదు. అదే విధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కాంప్లమెంటరీ పాసులు పొంది తమ బందువులు, అనుయాయులకు ఇచ్చారు. మరో వైపు పోలీసులు, ఇతర అధికారులు మధ్యాహ్నం నుంచే బందోబస్తులో ఉండడంతో రాత్రి వరకు నిరసించిపోయారు.

పార్కింగ్‌కు అవస్థలు...

ఉప్పల్‌లో అంతర్జాతీయ హంగులతో నిర్మిం చిన రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడి యానికి సరైన పార్కింగ్ సదుపాయం కరువైంది. స్టేడియంలో మ్యాచ్‌లు జరిగిన సమయంలో స్థానికులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. మ్యాచ్‌లు ప్రారంభ సమయంలో పలు ప్రైవేటు స్థలాల్లో పార్కింగ్ ఏర్పాటు చేసుకోవచ్చని హెచ్‌సిఎ అధికారులు ప్రకటనలు జారీ చేస్తు న్నప్పటికి సంబందిత స్థలాల నిర్వహకులు వాహనాలు రాకుండా పెన్సింగ్ ఏర్పాటు చేసుకుంటున్నారు. స్టేడియంలో సుమారు 39 వేల మంది ప్రేక్షకులు కూర్చుని మ్యాచ్‌ను తిల కించే విధంగా నిర్మాణం చేయగా, వాహనాలు నిలిపేందుకు మాత్రం పార్కింగ్ సదుపాయం పూర్తిస్థాయి లో కల్పించలేదు. ప్రస్తుతం కేవలం వివిపిల వాహనాలు మాత్రమే లోపలికి అనుతిస్తుండగా, సాధారణ ప్రేక్షకుల వాహనాలు రోడ్ల వెంటే నిలిపి ఉంచుతున్నారు.

స్టేడియంలో వెంకటేష్ సందడి

భారతీయ సంస్కృతిలో అవధాన విద్యకు ప్రత్యేక స్థానం

మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

చిక్కడపల్లి, ఏప్రిల్ 5(ప్రభాతవార్త): భారతీయ సంస్కృతిలో అవధాన విద్యకు ప్రత్యేక స్థానం ఉందని హర్యాన పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ఆధ్వర్యంలో 200వ మహా శతవధానం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దత్తాత్రేయ హాజరై జ్యోతి ప్రజ్వలనతో అవధానాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఇక్కడి అవధానులు తమ మేధస్సుతో కంప్యూటర్ కంటే వేగంగా స్పందిస్తూ అబ్బురపరిచారని కొనియాడారు. విద్యార్థులు కూడా ఇటువంటి ఏకాగ్రతను అలవరచుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, ఆధ్యాత్మిక జ్ఞానంతో దేశ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరం ఇలాంటి సాంస్కృతిక, సామరస్య కార్యక్రమాలకు కేంద్రంగా ఉండటం గర్వకారణమన్నారు. జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ట్రస్టీ యోగేష్ గాంధీ మాట్లాడుతూ జైన్ సంప్రదాయంలో మేధా శక్తి, స్మృతి సామర్థం, ఏకాగ్రతను ప్రదర్శించే అపూర్వ కళ శతవధానాన్ని ప్రోత్సహించడం, యువతరంలో ఆధ్యాత్మిక విలువలు, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడం ఈ మహా శతవధాన్ లక్ష్యమ న్నారు.

కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన జైన్ మహఅవధాని అభినందన చంద్రసాగర్ తన అద్భుత జ్ఞాపకశక్తితో సభికులను మంత్రముగ్ధులను చేశారు. మహాఅవధాని అభినందన చంద్ర సాగర్ మాట్లాడుతూ.. శతవధానం అనేది కేవలం కళ మాత్రమే కాదని, అది ఒక జీవన విధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ ఆశిష్ జైన్, ప్రముఖ నటుడు సమయ్ షా (గోగి), జైన్ ఇంటర్నేషనల్ విద్యాపీఠ్ ట్రస్టీలు కైలాష్ బండారి, సీఏ విక్రమ్ శ్రీశ్రీమల్, అమిత్ వజవత్, హితేష్ ముథా, అంకిత్ చోరాడియా తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.

బండారు దత్తాత్రేయ

నగరంలో సౌండ్ పొల్యూషన్

మోటారు హారన్ మోతలతో చెవులకు చిల్లు..బీపీ వస్తుందంటున్న డాక్టర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త

వాహనాల మోత దడ పుట్టిస్తోంది. అవసరం లేకున్నా మోగిస్తున్న హారన్‌లతో రహదారులు దద్దరిల్లిపోతున్నాయి. గచ్చిబౌలి, జీడిమెట్ల, ఉప్పల్, ఫలక్‌నుమా, హుస్సేన్‌సాగర్ తదితర ప్రాంతాల్లో ప్రమాదకరస్థాయిలో శబ్దాలు నమోదవుతున్నాయి. కొన్ని హాట్ స్పాట్‌లలో 110 డెసిబుల్స్ నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. దీని ప్రభావం వినికిడి శక్తి, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధ్యాహ్నం 3.30 నుంచి రాత్రి 8 గంటల మధ్య.. కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల ప్రకారం... నగరంలో వివిధ ప్రాంతాలనులో శబ్ద తీవ్రత 45 నుంచి గరిష్టంగా 65 డెసిబుల్స్ మధ్య ఉండాలి.అయితే.. జూబ్లీహిల్స్,అబిడ్స్, తార్నాక, గచ్చిబౌలి, జూపార్క్, ఫలక్‌నుమా, ఉప్పల్, హుస్సేన్‌సాగర్, సనత్‌నగర్, జీడిమెట్ల, గడ్డపోతారం తదితర ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో 100 డెసిబుల్స్ మించిపోతోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గచ్చిబౌలి, ఉప్పల్ దారిలో మధ్యాహ్నం 3.30నుంచి రాత్రి 8 గంటల మధ్య 110 డిబి శబ్దం నమోదవుతోంది. మోటారు వాహన చట్టం ప్రకారం అనవసరంగా హారన్ మోగించడం నిషేధం.

సిటీ పరిధిలో మోటారు సైకిల్, కారు, ఆటో, బస్సు, లారీ, ఇతర ప్రైవేటు వాహనాలకు భారీ శబ్దాలు వచ్చే హారన్, సైలెన్సర్లు బిగిస్తున్నారు. పోలీసులు అప్పుడప్పుడు స్పెషల్ డ్రైవ్‌లో మోటారు సైకిళ్ల సైలెన్సర్లపై చలానాలు విధిస్తున్నారు. మిగతా హెవీ వెహికల్స్‌పై మాత్రం దృష్టి పెట్టడం లేదు.

నగరంలో శబ్ద కాలుష్యాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి ట్రాఫిక్ పోలీసులు 2020లో సిగ్నళ్ల వద్ద అకౌస్టిక్ కెమెరాలను ఏర్పాటు చేయాలని

ప్రతిపాదించారు. ఫలితంగా సిగ్నల్ దగ్గర పరిమితికి మించి ఎవరైనా హారన మోగించినా, ఇంకా ఏ ఇతర కారణాలతోనైనా నిర్దేశిత ప్రమాణాల కంటే ఎక్కువ శబ్దం చేస్తే ఈ మీటర్ ఆటో మేటిక్‌గా ఫొటో తీసి, చలానా వేస్తుంది. ఇది ప్రతిపాదనలకే పరిమితమైంది.

హారన్ కొడితే అంతే..పోలీసుల షాక్..

విపరీతంగా హారన్లు కొట్టి చికాకు తెప్పించేవారికి చెక్ పెట్టేందుకు పోలీసులు సిద్దమయ్యారు. నిర్ణీత డెసిబుల్స్ దాటి శబ్దాలుచేసినా..సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యానికి పాల్పడినా చర్యలుంటాయని హెచ్చరిస్తున్నారు.శబ్ద కాలుష్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించిన పోలీసులు అధిక శబ్దాలు చేసే వారి పనిపడుతున్నారు. ఇష్టమొచ్చినట్లు హారన్లు మోగిస్తూ శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిపై కొరడా ఝుళిపిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం 65 డెసిబుల్స్ సౌండ్ మించితే శబ్ద కాలుష్యంగా పరిగణించాల్సి ఉంటుందని పోలీసులు పేర్కొంటున్నారు. అలాగే 75 డెసిబుల్స్ ఉంటే హానికరం..120 డెసిబుల్స్ కంటే ఎక్కువగా ఉంటే అది పెయిన్ ఫుల్‌గా పరిగణించాల్సి ఉంటుందని అంటున్నారు.

ప్రమాదమనిపిస్తే తప్ప.. హారన్ మోగించరాదు...

పరిమితికి మించి శబ్దం చేయడం వల్ల వినికిడి లోపం వస్తుంది. 20 డీబీ వరకు సేఫ్.. నగరంలో సుమారు 70 డీబీ నమోదవుతోంది. ఇది కొంత ప్రమాదకరమే. కళ్లు తిరగడం, ట్యూమర్ వంటివి వచ్చే అవకాశం ఉంది. వనిలో ఏకాగ్రత దెబ్బ తింటుంది.

చెవిలోని కర్ణభేరి పగిలితే మళ్లీ దాన్ని పునరుద్దరించలేం. 2017 మోటారు వెహికిల్ చట్టల ప్రకారం ప్రమాదమనిపిస్తే తప్ప డ్రైవర్ హారన్ మోగించరాదు. దీన్ని ఎవరూ పాటించడంలేదు. హారన్‌కు బదులు బ్రేక్ వినియోగించాలి. హారన్ వినియోగించకపోతే సుమారు 50 శాతం సమస్య పరిష్కారమవుతుంది.

–బుర్ర వెంకటేశ్వర్లు,
రహదారి భద్రత నిపుణులు

కెబిఆర్ చుట్టూ ట్రయల్ రన్ సక్సెస్...

సాఫీగా సాగిన వాహనాల దారి మళ్లింపు.. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించిన నగర పోలీసు కమిషనర్ సజ్జనార్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: ట్రయల్ రన్ సక్సెస్ అయింది. వాహనాల దారి మళ్లింపు సాఫీగా సాగింది. దారి మళ్లింపు ప్రక్రియను నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సంయుక్త కమిషనర్ (ట్రాఫిక్) జోయల్‌డేవిస్, జూబ్లీహిల్స్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్ తదితరులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వాహనదారులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్, ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్‌సిటీ) ప్రాజెక్టులో భాగంగా బంజారాహిల్స్,జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో జరుగుతున్న స్టీల్ ఫ్లైఓవర్, అండర్‌పాస్ నిర్మాణ పనుల దృష్ట్యా, కేబీఆర్ పార్క్ చుట్టూ ఆదివారం వన్ వే ట్రాఫిక్ ట్రయల్ రన్‌ను నిర్వహించారు. కేబీఆర్ మెయిన్ గేట్ నుండి బసవ తారకం ఆసుపత్రి, అగ్రసేన్ జంక్షన్, ఫిలింనగర్, రోడ్ నంబర్ 45 మీదు గా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకుఉన్న ప్రధాన కూడళ్లను సందర్శించి, వాహనాల రాకపోకలను పర్యవేక్షించారు. భవిష్యత్తులో నగరంలో పెరగ నున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. నేటి నుండి ట్రాఫిక్ యథావిధిగా పాత పద్దతిలోనే అనుమతించడం జరుగుతుందన్నారు. ట్రయల్ రన్ ద్వారా క్షేత్ర స్థాయిలో గమనించిన అంశాలను,అవసరమైన మెరుగుదలను విశ్లేషించి, ఆ నివేదికను త్వరలో జీహెచ్ఎంసీ అధికారులకు పంపిస్తామని చెప్పారు. నివేదిక ఆధారంగా అవసరమైన మార్పులు చేసిన తర్వాత, ప్రజలకు ముందస్తు సమాచారం అం దించి మరోసారి వన్ వే సిస్టమ్ ట్రయల్ రన్‌ను నిర్వహిస్తామని సీపీ తెలిపారు. ఈ అభివృద్ధి పనుల వల్ల కలిగే అసౌకర్యానికి నగర పోలీసు, ప్రభుత్వం తరపున విచారం వ్యక్తం చేస్తున్నామని, ప్రజలు, వాహనదారులు సహకరించాలని కోరారు.

ట్రాఫిక్ తీరును పరిశీలిస్తున్న సీపీ సజ్జనార్, జోయల్ డేవిస్ తదితరులు

బాలంరాయి చౌరస్తాలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

జగ్జీవన్‌రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే

కంటోన్మెంట్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎస్.శ్రీగణేష్ తెలిపారు. జగ్జీవన్‌రామ్ 119 జయంతిని పురస్కరించుకొని ఆదివారం బాలంరాయి చౌరస్తా, పికెట్, బొల్లారం ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బోయిన్‌పల్లి మార్కెట్ వైస్ చైర్మన్ డి.బి.దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావ్, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ చైర్మన్ ఆర్. ఆనంద్ బాబు గౌడ్, మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

కంటోన్మెంట్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక కిషన్‌మాదిగ రసూల్‌పురాలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవుడు తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీలో జగ్జీవన్‌రామ్ జయంతి

అలియాబాద్‌లో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని పురస్కరించుకొని ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ రోడ్డు బుడగజంగం కాలనీలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బుడగజంగం కాలనీ అధ్యక్షుడు కప్పరి రవి, మీసాల జైహింద్, కప్పరి మధు, కడమంచి బాబు, వెంకటేష్, రాకేష్, సిరిసాల వంశీ, ఉపాధ్యాయులు శ్రీవాటి శ్రీనాథ్ పాల్గొన్నారు.

అలియాబాద్‌లో...

అలియాబాద్ జలమండలి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహ్మద్ సలీమ్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బాబూజీ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జి.సర్వేశ్వర్‌రావు, మహ్మద్ యూసుఫ్, యాదయ్య, గణేష్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్రినాక చౌరస్తాలో...

ఎంఆర్‌పీఎస్ ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో ఛత్రినాక చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు దార్ల యాదగిరి మాదిగ బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ముక్కెర రమేష్ మాదిగ, బండి నరేష్ మాదిగ, ఎంఈఎఫ్ నేతల ముత్యాలు, పి.మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

చాంద్రాయణగుట్టలో...

చాంద్రాయణగుట్ట హరిజనబస్తీలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌సిఆర్ పిఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రాయల నర్సింగ్‌రావు బాబుజీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డి.విఠల్, కె.బాబురావు, కె.నాగరాజ్, భజరంగ్ తదితరులు పాల్గొన్నారు.

పరిపాలన దురంధరుడు బాబూ జగ్జీవన్‌రామ్

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న

గోషామహల్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దళిత వర్గాల ఆశాజ్యోతి పరిపాలన దురంధరుడు దళిత హక్కుల కోసం పరిరక్షించిన గొప్ప రాజనీతి కోవిదుడని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అన్నారు. డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బషీర్‌బాగ్ చౌరస్తా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని జగ్జీవన్‌రామ్ వి గ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడిన గొప్పవ్యక్తి అన్నారు. కార్యక్రమంలో ఎంపిఆర్ఎస్ ప్రతినిధులు పూజల రవిమాదిగ, శ్రీనివాస్‌మాదిగ, శివమాదిగ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పురానాపూల్‌లో...

బేగంబజార్, ఏప్రిల్ 5ప్రభాతవార్త: డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మాదిగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పురానాపూల్ స్వామివివేకనందనగర్ అమ్మవారి ద్వారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ వి గ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బస్తీకమిటి ప్రతినిధులు ఎం.పి భీష్మా, పిశ్యామ్‌కుమార్, ఎం.ప్రభాకర్, గురుచరణ్, పి.మహేందర్, బద్రీ, ప్రేమ్ కుమార్, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

ఏఐఎస్‌సిఆర్‌పి సొసైటీ జాతీయ కార్యదర్శిగా సర్వేశ్వర్‌రావు

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ (ఏఐఎస్‌సిఆర్‌పిఎస్) జాతీయ కార్యదర్శిగా అలియాబాద్ జలమండలి ఉద్యోగి జి.సర్వేశ్వర్‌రావు నియమితులైయ్యారు. లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్‌సి ఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు ఎస్.రాజు వస్తాద్ నుండి నియామకపత్రాన్ని స్వీకరించారు. సొసైటీ నిబంధనలు, ఆదేశాల మేరకు పనిచేస్తూ సంస్థ ఉన్నతికి కృషి చేయగలరని రాజు వస్తాద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శిగా నియమితులైన సర్వేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆల్ ఇండియా ఎస్‌సిఆర్‌పి సొసైటీ తనపై విశ్వాసం, నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు న్యాయం చేసేందుకు కృషిచేస్తానన్నారు. అలియాబాద్ జలమండలి కార్యాలయ ఉద్యోగులు సర్వేశ్వర్‌రావును పూలమాల, శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు.



నియమాక పత్రం అందుకుంటున్న సర్వేశ్వర్‌రావు

పాటిగడ్డలో జగజ్జీవనరామ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

గాజులరామారం 125వ డివిజన్‌లో...

సంజీవరెడ్డి నగర్‌లో...

బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం ఎక్స్ రోడ్స్ లో..

నాచారంలో...

హెచ్ఎంటీనగర్‌లో...

ఫిల్మ్‌నగర్‌లో...

బీజేపీ మహిళా మోర్చ నేత వీరపనేని పద్మ...

బోయిన్‌పల్లిలో...

అడ్డగుట్టలో...

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో....



హైదర్షాకోట్ డివిజన్‌లో...

బాబూ జగజ్జీవనరామ్‌కు ఘన నివాళులు

బేగంపేట ఏప్రిల్ 5,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని రాణిగంజ్‌చౌరస్తాలో బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ చీరె సుచిత్రాశ్రీకాంత్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డివిజన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి వేడుకలలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చీరె శ్రీకాంత్, బీజేపీ జిల్లా మాజీ సహ కోశాధికారి ఎస్ఆర్ మల్లేష్, డిఆర్ శ్రావణ్‌కుమార్, రాంగోపాల్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షులు సందీప్ వర్మ, ఆకుల ప్రతాప్, దయానంద్, సూర్యవంశీ, ప్రవీణ్, ఆనంద్ వ్యాస్, తదితరులు పాల్గొన్నారు.

పాటిగడ్డలో...

బేగంపేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : బేగంపేట పాటిగడ్డలో బాబూ జగజ్జీవనరామ్ 119వ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోట నీలిమ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశాల్ సుధాం తదితరులు.

ఖైరతాబాద్ డివిజన్‌లో...

ఖైరతాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త): డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ డివిజన్ లైబ్రరీ సర్కిల్(బడాగణేష్) వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ పి విజయరెడ్డి పాల్గొని బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నిర్వాహకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో...

ఖైరతాబాద్, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త): ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో బాబూ జగజీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానికంగా వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు కలిసి వైభవంగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగజీవన్‌రామ్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ నాయకులు ప్రసంగాలు నిర్వహించారు. అదేవిధంగా పలు ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

గాజులరామారంలో...

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : గాజులరామారం 125వ డివిజన్‌లో ఆదివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, కస్తూరి బాలరాజు, డీఎల్ లక్ష్మణ్, శివయ్య, ప్రసాద్, దేవుని సత్తయ్య, కిష్టయ్య, నీరుడి పెంటయ్య, రంజన్, సమ్మయ్య, గౌస్ బాయ్ తదితరులు పాల్గొని జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బాబూ జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

సంజీవరెడ్డినగర్‌లో...

సంజీవరెడ్డి నగర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.హనుమంతరావు ఆధ్వర్యంలో బల్కంపేట్ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఎదురుగాఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలు వేసి మహానేతకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వనం శ్రీనివాస్, కట్ట బలరాం, మోత్కు పల్లి రమేష్, ముత్యాల లక్ష్మణ్, ముత్యాల కృష్ణ, చెలిమెల శివశంకర్, బీజేఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రవి, మోత్కుపల్లి పాండు, మిర్యాల రాజు, బోల్లి పాక నగేష్, రామేశ్వరం వెంకటేష్, మోత్కుపల్లి ప్రేమ్ కుమార్, రామేశ్వరం రాజశేఖర్, రాము, స్థానిక బస్తివాసులు, దళిత సంఘాల నాయకులు, బల్కంపేట్ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య పార్కులో...

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఎం.దశరథ్, రవికుమార్, ఉపాధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, గత అంతర్జాతీయ అధ్యక్షులు నాగభూషణం, ఏవీపీ మురళీ కృష్ణ, గత ఏవీపీ సంపత్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, గత అధ్యక్షులు ఎస్. రమేష్ రెడ్డి, రఘురామ్, వర్మ, అంజి యాదవ్ మరియు పెద్ద సంఖ్యలో వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం ఎక్స్ రోడ్స్‌లో..

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) : దేశానికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాతిరి పార్థసారథి కొనియాడారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సాయిబాబా దేవాలయం ఎక్స్ రోడ్స్ వద్ద బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్థసారథి ముఖ్య అతిథిగా విచ్చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు పూస రాజు, మద్దూరి శివాజీ, గోపి, రాములు, వివేక్, హర్ష, మాధవ్ రెడ్డి, నరసింహ రాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో...

చిక్కడపల్లి, ఏప్రిల్ 5(ప్రభాతవార్త) : స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం గాంధీనగర్ ఆంధ్ర కేఫ్ వద్ద లక్ష్మీ ్మ గణపతి దేవాలయ చైర్మన్ మారిశెట్టి నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. దేశానికి జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ ప్రెసిడెంట్ అభిషేక్ కెన్నెడీ, శీలం సత్యనారాయణ, గుర్రం శంకర్, సాయిరాం, నర్సింగ్, సబర్మతి రాజు, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, కృష్ణ యాదవ్, నరేందర్ యాదవ్, నవీన్, బాబూరావు, రాజేష్, చందు, అప్పు తదితరులు పాల్గొన్నారు.

రాణిగంజ్ చౌరస్తాలో జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

దేవులపల్లి రవి కిరణ్ ఆధ్వర్యంలో...

సంజీవరెడ్డినగర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: అమీర్‌పేటలోని సోనబాయమ్మ ఆలయం సమీపంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేత దేవులపల్లి రవికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్‌యాదవ్, బ్రహ్మయ్య, రజనీకాంత్, జి.సత్యనారాయణ, కృష్ణకుమార్, ప్రతాప్‌నాయక్, సాయి గౌడ్, రాజేశ్వర్, బాబురావు, విజయ్, చంద్ర పాల్గొన్నారు.

నాచారంలో...

తార్నాక, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : కార్మికుల హక్కుల కోసం, రైతుల సంక్షేమానికి, దేశ ఆర్థికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు బిజెపి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భంగా నాచారంలో ఆదివారం జగ్జీవన్‌రామ్ సమాజానికిచేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గౌడెల్లి రామకృష్ణ, ఎరుపుల నర్సింగ్‌రావు, ఎరుపుల చిన్న, రమేష్, నాగరాజు, రాజు, ఎమ్ డి.ఘౌస్, లలిత్, రాకేష్, రాజు, ఫిరోజ్, హరిబాబు, జగదీష్, బాల్‌రాజ్, ప్రేమ్, అనిల్, గణేష్ పాల్గొన్నారు.

హెచ్ఎంటీనగర్‌లో...

నాచారం, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: నాచారం హెచ్ఎమ్‌టి నగర్‌లో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. నాచారం హెచ్ఎమ్‌టి నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్‌లో డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దళితుల హక్కుల పరిరక్షణకు కృషి

- ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పత్తిరాజు

నార్సింగి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త :

దళితుల హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పని చేస్తానని ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పత్తిరాజు పేర్కొన్నారు. ఎస్సీ రైట్స్ ప్రొటక్షన్ సొసైటీ జాతీయ అధ్యక్షులు సిరుగుమల్లే రాజు ఉస్తాద్ చేతుల మీదుగా పత్తిరాజు రాష్ట్ర ఉపాధ్యక్షుడి నియామక పత్రంను అందుకున్నారు. అనంతరం పత్తి రాజు మాట్లాడుతూ దళిత జాతిలో పుట్టినందుకు గర్వపడుతున్నానని తెలిపారు. సంఘ సంస్కరణలో దళిత జాతి చేసిన సేవలు అనితర సాధ్యమన్నారు. మహర్శులు, మేధావులు గొప్ప గొప్ప వారిని దేశానికి అందించిన జాతి దళితజాతి అని తెలిపారు. వ్యాసడు, వశిష్ఠుడు, విదురుడు, వాల్మీకి, శ్రీసుఖుండు, గుహుడు, శబరి, అంబేద్కర్, జగ్జీవన్‌రాం వంటి ఎందరో మహనీయులు దేవుడి కార్యాలను ఫలవంతం చేసేందుకు దళితజాతిలోనే జన్మించారని వివరించారు. రాజులు, రారాజులు, చక్రవర్తులకు సైతం అస్త్ర, శస్త్ర, శాస్త్రాలను నేర్పించిన మహనీయులు దళితులేనని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం ఎస్సీ రైట్స్ ప్రొటక్షన్ సొసైటీ ఏ ఆదేశమిచ్చినా, ఏ పిలుపు ఇచ్చినా విజయవంతం చేసి తీరుతా మన్నారు. కంఠంలో ప్రాణం నిలిచి ఉన్నంత వరకు నా దళిత జాతి ఐక్యతకు, అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తానని పత్తిరాజు స్పష్టం చేశారు.

కౌటికే విఠల్‌కు సత్కారం

చిక్కడపల్లి, ఏప్రిల్ 5(ప్రభాతవార్త) : జీవిత బీమా రంగంలో అచంచలమైన విశ్వాసం, అంకితభావంతో ముందుకు సాగుతున్నట్లు చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ కౌటికె విఠల్ పేర్కొన్నారు. ఆదివారం భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని సీబీ8 టీమ్ ప్రతినిధి కౌటికే విఠల్ అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఘనంగా సత్కరించారు. ఎల్ఐసీ చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ విభాగంలో ఆయన దేశంలోనే నంబర్ వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ నిరంతర కృషి, అంకితభావంతో విఠల్ సాధించిన ఈ మైలురాయి తోటి ప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని సీనియర్ డివిజనల్ మేనేజర్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు సంస్థ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ చిరస్మరణీయ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన తన పాలసీదారులు, శ్రేయోభిలాషులు సహచర ఏజెంట్లకు హృదయపూర్వక కృత జ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన విజయ ప్రస్థానంలో క్రమశిక్షణ, దృఢ సంకల్పం, గౌరవం, సమర్పణ అనే నాలుగు సూత్రాలే మూలాధారమని వెల్లడించారు. ఈ విలువలే తనను నేడు ఈ ఉన్నత స్థాయికి చేర్చాయని ఆయన వివరించారు. ఈ విజయం కేవలం నా ఒక్కడిది కాదు. నాపై నమ్మకం ఉంచిన ప్రతి పాలసీదారుడిది, నాకు వెన్నుముకగా నిలిచిన మిత్రులు శ్రేయోభిలాషులది అని అన్నారు.

మణిప్రసాద్ భరతనాట్య ప్రదర్శనలో దృశ్యం

ఆకట్టుకున్న మణిప్రసాద్ భరతనాట్యం

రవీంద్రభారతి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ప్రముఖ నాట్య శిక్షణా సంస్థ మయూరి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రఖ్యాత భరతనాట్య గురువు వైదేహి సుభాష్ శిష్యుడు మణిప్రసాద్ భరతనాట్య ఆరంగేట్రం నవరసోస్పాదంగా కన్నులపండువ కావించింది. మణిప్రసాద్ పలు భరతనాట్య అంశాలను శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శిస్తూ అలవోకగా నర్తించి ఆహుతుల హర్షద్వానాలతో ప్రశంసలందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి, ప్రముఖ నాట్యగురువు కళాశ్రీ డా. పి.రమాదేవి, మియాపూర్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, గాంధీభవన్ పిఆర్ఓ హరిప్రసాద్, మణిప్రసాద్ తల్లిదండులు ప్రసాద్, చంద్రిక తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి మణిప్రసాద్ భరతనాట్య ఆరంగేట్రంను లాంఛనంగా ప్రారంభించి ప్రసాద్ తొలిప్రదర్శనలోనే తన నటనాచాతుర్యాన్ని చాటుకుంటూ తన్మయుల్ని చేయడం హర్షదాయకమని కళాకారుడుని, గురువు సుభాష్‌ను ఎంతగానో అభినందించి ఘనంగా సత్కరించారు.

పికెట్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ జయంతి

కంటోన్మెంట్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ పికెట్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జగ్జీవన్ రామ్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద, సీనియర్ కాంగ్రెస్ నేత ముప్పిడి మధుకర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. జాతీయ కన్వీనర్ శ్యామ్ ప్రసాద్, బిజెపి నాయకులు డాక్టర్ వంషా తిలక్, జె.భాస్కర్, రాజ్‌మల్లేశ్, అశోక్, సత్య నారాయణ, రొట్టెల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అక్రమాలపై జ్యూడిషియల్ విచారణ జరపాలి

బిఆర్ఎస్ నేతల డిమాండ్

సరూర్‌నగర్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: బడంగ్‌పేట్‌లో జరిగిన బడా అవినీతి వ్యవహారంపై జ్యూడిషియల్ విచారణ చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బడంగ్‌పేట్‌లోని పిఎంఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి మాట్లాడుతూ బడంగ్‌పేట్‌లో అవినీతి అక్రమాలకు బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకమనీ అయితే జరిగిన నిధుల దుర్వినియోగంపై ఏ విచారణ చేసినా స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్ల పదవిలో ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్‌లు బడంగ్‌పేట్‌లో జరిగిన అవినీతి, అధికారుల సస్పెన్షన్‌పై ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. పాలకవర్గ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బడంగ్‌పేట్‌కు సంబంధించి వివరణ ఇస్తారేమోనని తాము భావించామని వారు తెలిపారు. ఇక్కడి జరిగిన అవినీతిలో ఎవరి ప్రమేయం ఉందనేది తేలాల్సిందేనని వారు స్పష్టం చేశారు. ఈ మేరకు జ్యూడిషియల్ విచారణ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, యాతం పవన్‌యాదవ్, సుక్క బాలరాజ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనాచారి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి, పుట్టగళ్ళ సంతోష్, గట్టు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

మహానుభావుడు జగ్జీవన్‌రామ్

పిసిసి మాజీ కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గొప్ప మహానుభావుడు బాబు జగ్జీవన్‌రామ్ అని పిసిసి మాజీ కార్యదర్శి లక్‌పతి యాదగిరిగౌడ్ అన్నారు. ఆదివారం జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక చౌరస్తాలో విగ్రహానికి యాదగిరిగౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిగౌడ్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. దేశ ఉప ప్రధానిగా దళిత హక్కులు, సామాజిక సమానత్వం కోసం ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి డిపి రెడ్డి, భూపతి లక్ష్మణ్, భీష్మాదేవ్, ఆర్. కె బాబు, రాము, మహేందర్, రసమల్ల మహేష్, పృధ్వి, సన్నీ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీకాంత్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషిచేసిన సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం బాగ్అంబర్‌పేట డివిజన్ భారత్‌నగర్ మాదిగ సంఘం ఆధ్వ ర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషి చేసిన ధీరుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ స్పాక్ పర్సన్ కోటం అనిల్, నిర్వాహక కమిటీ ప్రతినిధులు, చైర్మన్ ఎన్ శ్రీహరి అధ్యక్షులు ఈ. శ్యామ్‌రావు, జనరల్ సెక్రెటరీ ఈ. ప్రభాకర్, శ్రీనివాస్, సదానంద్ ఆంజనేయులు, ఓంప్రకాష్, నర్సింగ్‌రావు, ని. సత్యనారాయణ, భానుప్రకాష్, రామకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

రావూరి మౌలేశ్వరరావుకు ఘన సన్మానం

మౌలేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

నిజాంపేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆదివా రం నిజాంపేట గ్రామ పెద్ద, ప్రజానాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డి అధ్య క్షతన రావూరి మౌలేశ్వరరావుని బాలాజీ హిల్స్ రెసిడెన్షియల్ వెల్ విషర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వివిధ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రతినిధులు, కాలనీవాసులు హాజరై మౌలేశ్వర రావుకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే వారికి పదవులు సహజంగానే వస్తాయ న్నారు. అనంతరం మౌలేశ్వరరావు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. కార్యక్రమం లో నాయకులు ఏలూరు సత్యానాని, వర్మరాజు, పంగా శ్రీనివాసరావు, ఇందిరమ్మ కాలనీ (ఫేజ్–1, 2, 3), కొలన్ తులసిరెడ్డి కాలనీ, బాలాజీ కాలనీ, వెంకటరాయనగర్, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ, వినాయక నగర్, సిరి ఎంక్లేవ్, ఇతర కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిఎంఎస్‌ను బలోపేతానికి ప్రత్యేక చర్యలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 5 (ప్రభాతవార్త) : భారతీయ మజ్దూర్ సంఘ్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సంఘ్ జాతీయ అధ్యక్షుడు సుంకరి మల్లేశం అన్నారు. ఆదివారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో బీఎంఎస్ కేంద్ర కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి వి. రాధాకృష్ణ, అఖిల భారత కార్యకర్త ప్రకోష్ఠ సహప్రముఖ్ దురైరాజ్, బిఎంఎస్ రాష్ట్రకార్యదర్శి తూర్పు రామ్‌రెడ్డి, భాగ్యనగర్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి టి. కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ టనా బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లోని అఖిల భారత స్థాయి ఫెడరేషన్ల సర్కిల్ సెక్రటరీలు, రాష్ట్ర స్థాయి ఫెడరేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు సమావేశంలో పాల్గొని తమ నివేదికలను సమర్పించారు. 2024 ఫిబ్రవరి నుంచి 2026 మార్చి వరకు చేపట్టిన సేవా కార్యక్రమాలు, సభ్యత్వనమోదు సంస్థాగత అంశాలపై సమగ్రంగా చర్చించారు.

ఇరాన్ యుద్ధం.. ప్రపంచానికి ముప్పు

చార్మినార్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ప్రపంచ జియోపొలిటికల్ పరిస్థి తులు ఆందోళనకరంగా మారుతున్నాయని, ఇరాన్–ఇజ్రాయిల్–అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే ప్రపంచం తీవ్ర ప్రభావాన్ని ఎదుర్కో వాల్సి వస్తుందని పలువురు వక్తలు అన్నారు. పాతబస్తీ పురానీహవేలీలోని డాన్ హైస్కూల్‌లో ఆదివారం డాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఫజల్ ఉర్ రెహ్మాన్ ఆధ్వర్యంలో ఇరాన్ యుద్ధం–ప్రస్తుత జియోపొలిటికల్ పరిస్థితులు అన్న అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటి సభ్యుడు మౌలానా తఖీ రాజాఆబిది, ఉస్మానియా యూనివర్శిటి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఇస్లాముద్దీన్ ముజాహిద్, సీనియర్ జర్నలిస్టులు ఫజీయుల్లా ఫిరాసత్, హుసాముద్దీన్ మతిన్, ఉస్మానియా విశ్వ విద్యాలం ఉర్దూ విభాగం మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మిన్హాజ్, సయ్యద్ బాకర్‌లు ప్రసంగించారు. ఇరాన్–ఇజ్రాయిల్–అమెరికా మధ్య యుద్ధం తీవ్ర రూపం దాల్చితే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశాలు ఉన్నాయని వారు తెలిపారు. విద్యా సంస్థలపై దాడులు మానవత్వానికి విరుద్ధమని నిరపరాధులపై హింసను ఏ మతం సమర్థించదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు..

సదస్సులో పాల్గొన్న పలువురు వక్తలు

అంబేద్కర్ వర్సిటీలో సామాజిక సాధికార ఉత్సవాలు

జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆచార్య ఘంటా చక్రపాణి తదితరులు

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్వీకే రెడ్డి, పలువురు డైరెక్టర్లు, డీన్లు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి మాట్లాడుతూ అణగారిన ప్రజల అభ్యున్నతికి, విద్యా వికాసానికి, దేశ సమైక్యతకు, సమగ్రతకు దిశా నిర్దేశం చేసిన మహనీయుల జన్మదినోత్సవాలను పురస్కరించుకుని సామాజిక సాధికార వారోత్సవాలు నిర్వహించాలని డా. బీ. ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమాలు మాజీ ఉప ప్రధాని, బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలతో మొదలై భారత రాజ్యాంగ నిర్మాత, స్ఫూర్తి ప్రదాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలతో ముగుస్తాయ న్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సెల్ లైసన్ ఆఫీ సర్ డా. బానోత్ ధర్మ, అన్ని విభాగాల డైరెక్టర్లు, డీన్లు, పలు విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సామాజిక సాధికార ఉత్సవాల్లో భాగంగా మహనీయుల జయంతుల నిర్వహణ, ఉపన్యాసాలు, చర్చాగోష్ఠులు, సదస్సులు, సాహిత్య సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ నిర్వహణ, కళాకారులతో కళాఖండాల రూప కల్పన ఉంటాయన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు, 6న ఆధునిక భారత దేశ అభివృద్ధిలో జగ్జీవన్‌రామ్ పాత్రపై ఉపన్యాసం, 7న సామాజిక న్యాయం కోసం కళలు, ఆర్టిస్టల ఆధ్వర్యంలో శిబిరం, ఏప్రిల్ 8న రిజర్వేషన్లు – ప్రజాస్వామ్యం–సవాళ్లపై సదస్సు, ఏప్రిల్ 9న ప్రొఫెసర్ జి. రామ్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణ (వ్యవస్థా పకుల వేదిక) ఉంటుందన్నారు. అలాగే 10న ఆర్థిక సంస్కరణలు, భారత రాజ్యాంగం, సంఘర్షణలు, వైరుధ్యాలు, భవిష్యత్ కార్యాచరణపై జాతీయ సదస్సు నిర్వహిస్తామన్నారు. ముఖ్యఅతిథిగా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పాల్గొంటారని చెప్పారు. ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిబాయిపూలే స్మారక ఉపన్యాసం ఉంటుందని, ఈ కార్యక్రమంలో డా. సంగిశెట్టి శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తారన్నారు. తెలుగు చలనచిత్రం ప్రత్యేక ప్రదర్శన, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ఆధ్వ ర్యంలో అంబేద్కర్ పుస్తకంపై చర్చ ఉంటుంద న్నారు. ఏప్రిల్ 13న డా. బి. ఆర్. అంబేద్కర్ స్మారక ఉపన్యాసం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ప్రొ. కంచె ఐలయ్య హాజరవుతారన్నారు. ఏప్రిల్ 14న డా. బీ. ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగం గా ఉదయం డా. బీ. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి, ఆ తర్వాత అంబేద్కర్ యూనివర్సిటీ డిజిటల్ సాధికారత కార్యక్రమాలను ప్రారంభించను న్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితారాణా, కళాశాల విద్య కమిషనర్ దేవసేన, పూర్వ విద్యార్థి, జ్యోతిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ జ్యోతిరెడ్డి పాల్గొంటారు. అదే విధంగా విశ్వవిద్యాలయం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమతా ఫెల్లోషిప్స్ స్కీం కింద అర్హత పొందిన ఆదివాసీ విద్యార్థులకు, ట్రాన్స్‌జెండర్ విద్యార్థులకు జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫెలోషిప్స్ అందించనున్నట్లు వెల్లడించారు.

మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

మాదిగ మహాశక్తితో మాదిగలను చైతన్యవంతం చేస్తా

మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

సైఫాబాద్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: రాష్ట్రంలోని లక్షలాది మంది మాదిగ లను రాజ్యాధికార దిశగా తీసుకెళ్లేందుకే తాను మాదిగ మహాశక్తి సంఘాన్ని స్థాపించడం జరిగిందని రాష్ట్ర మాజీ మంత్రి, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మోత్కుపల్లి నర్సింహులు చెప్పారు. డా. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'మాదిగ మహాశక్తి' (ఎంఎంఎస్) సంఘం జెండాను వందలాది మంది మాదిగల సమక్షంలో ఘనంగా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాదిగ మహాశక్తి సంఘం విధి విధానాలను వివరించారు. మాదిగలు రాజకీయ శక్తిగా ఎదగకపోవడానికి కారణం, మాదిగలు ఐక్యంగా లేకపోవడమేనని ఆయన కంటతడి పెట్టారు. గడిచిన లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కేటాయించలేదని విచారం వ్యక్తం చేశారు. మాదిగలను రాష్ట్ర వ్యాప్తంగా చైతన్య వంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, రానున్న ఎన్నికల్లో రాజకీయ శక్తిగా మార్చుతానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో తగినన్ని సీట్లు కేటాయిం చాలని, అలాగే మాదిగ స్త్రీలకు చట్టసభలలో ప్రాధాన్యత కల్పించాలని, వర్గీ కరణ సాధనకు అమరులైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం అందించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగల అమర వీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయాలని, ఎంఆర్‌పిఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, హైదరాబాద్‌లో మాదిగ భవన్ నిర్మాణానికి 10 ఎకరాల స్థలం కేటాయించాలని, మాదిగ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిం చాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కల్పించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన బషీర్‌బాగ్‌లో భారీగా ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు జెండాలను చేబూని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాణా సంచా కాల్చారు.

హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేద్దాం

నార్సింగి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : ఈ నెల 19వ తేదీన మణికొండలోని గోల్డెన్ టెంపుల్ వద్ద జరుపతలపెట్టిన "హిందూ సమ్మేళనం" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీ హిందూ బంధువు తరలి రావాలని హిందూ సమ్మేళనం సమితి చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మణికొండలో నిర్వహించే సమ్మేళనం స్థలంను నూతన కమిటీ ప్రతినిధుల బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శత జయంతి వేడుకలలో భాగంగా హిందువులను సంఘటితం చేసేందుకు, సనాతన ధర్మ పరిరక్షణకు, ఆధ్యాత్మి విలువలను పెంచేందుకు, హిందువులమంతా బంధువులం అనే భావనను ప్రతీ ఒక్కరిలో తీసుకు వచ్చేందుకు జరుపతలపెట్టిన ఈ గొప్ప కార్యంలో అందరూ భాగస్వా ములు కావాలని తెలిపారు. హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షునిగా బుద్దోలు శ్రీరాములు, ఉపాధ్యక్షునిగా లక్ష్మణ్‌రావ్, ప్రధానకార్యదర్శిగా గొల్లపలిన ఫణేంద్ర, కోశాధికారులుగా గాయత్రి, సోమన్, సహ కార్యదర్శులుగా శైలజ, హేమలత, నరేంద్ర, సురేఖ, బిందు, జ్యోతి, దిలీప్ తదితరులు ఎంపికయ్యారు.

మణికొండ హిందూ సమ్మేళనం సమితి నూతన కార్యవర్గ సభ్యులు

నూతన ఎన్నికైనవారితో దండుగుల మైసయ్య, వేముల లక్ష్మణ్ తదితరులు

అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గం నియామకం

హైదరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: అఖిల భారత వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దండుగుల మైసయ్య రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించారు. తెలం గాణ మహిళా అధ్యక్షురాలుగా బోదాసు మాధవి ని నియమించడం జరిగినది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ ఆలకుంట్ల రాజమ్మను నియమించారు. అలాగే గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపు సారంగపాణి, సూర్యాపేట్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొంచెం యాదగిరి, సూర్యాపేట జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ గుంజి ఉస్మార్, మేడ్చల్ జిల్లా కార్మిక అధ్యక్షుడిగా గోపాల్ ని నియమించడం జరిగినది అలాగే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ సర్కిల్‌కు అధ్యక్షుడిగా సురేష్‌లుగా నియమించారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం, ప్రెసిడెంట్ వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా ప్రెసిడెంట్ తిరుమల లక్ష్మణ్ వేముల, నేషనల్ సెక్రటరీ వరికుప్పల శ్రీనివాస్ నేషనల్ సెక్రటరీ మొక్కల శేఖర్, యూత్ ప్రెసిడెంట్ వేముల లోకేష్, రాష్ట్ర లీగల్ సెల్ అడ్వైజర్ వేముల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మంజుల అన్నమయ్య, రాష్ట్ర సెక్రటరీ గోగుల స్వామి, తెలంగాణ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సంపంగి వెంకటేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ వల్లపు వెంకటేష్‌లు హాజరయ్యారు

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి గోవింద అశోక్

చిక్కడపల్లి, ఏప్రిల్ 5(ప్రభాతవార్త): స్వాతంత్ర్య సమరయోధుడు, భారత జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గోవింద అశోక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివా రం విద్యానగర్ పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్, స్మారక సంస్థల ఆధ్వర్యం లో జాతీయ జెండా 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వర్గీయ కె. హెచ్. ఎస్. జగదంబ స్థాపించిన ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ చైర్ పర్సన్ కోడూరు శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గోవింద అశోక్ పాల్గొని 300 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. దాతలు ఐత సత్యం(అల్వాల్), లక్కరాజు సురేష్(క్రికెటర్) ఈ పుస్తకాలను సమకూర్చారు. గోవింద అశోక్ మాట్లాడుతూ పింగళి వెంకయ్య దేశానికి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన త్యాగానికి, ప్రతిభకు గుర్తింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు తక్షణమే స్పందించి భారతరత్న" పురస్కారాన్ని ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక అతిథులుగా జీఎం కేశవ్, రొయ్యూరు శేష సాయి, మేడి సత్యనారాయణ హాజరై ప్రసంగించారు. కార్యక్రమాన్ని పింగళి వెంకయ్య స్మారక సంస్థ చైర్పర్సన్ కోడూరు శ్యామల్ రావు, జనరల్ సెక్రెటరీ బంగారు ప్రశాంత్, సెక్రెటరీ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షించగా కార్యక్రమంలో కరణం సురేష్, విజయ్‌యాదవ్, పి. లక్ష్మణ్, కె. వెంకటేష్, కె. శ్రీకాంత్ పాల్గొన్నారు.

చాపల బావిలో ఉచిత వైద్య శిబిరం

కంటోన్మెంట్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత బద్రి నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం చాపల బావిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జన్నత్ ఉల్ బకీలోని పవిత్ర సమాధులను పునర్ నిర్మించాలి

మాట్లాడుతున్న ఆల్ బకీ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ నేతలు

ధర్నాచౌక్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: మదీనా మునవారలోని జన్నత్ ఉల్ బకీలో కూల్చివేసిన అహ్లే ఏ బైత్ ప్రవక్త కుటుంబసభ్యులు, సహబాల సమాధులను తిరిగి నిర్మించాలని ఆల్ బకీ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ నాయకులు సౌదీ అరేబియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జన్నత్ ఉల్‌బకీలోని పవిత్ర సమాధులను పునర్నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆల్‌బకీ ఆర్గనైజేషన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి నేతలు మౌలానా అమ్మర్, మౌలానా జాఫర్‌యాబ్, మౌలానా రజా అబ్బాస్, మౌలానా జమా లుద్దీన్, మౌలానా లుక్కద్‌లు మాట్లాడుతూ అహ్లే ఏ బైత్ సహబాల పట్ల ప్రతి ముస్లింకు గౌరవం ఉంటుందని, సమాధులను కూల్చి వేయటం ప్రతి ఒక్కరికీ మతపర మైన భావాలను దెబ్బతీసిందన్నారు. పవిత్ర స్థలాల పునర్‌నిర్మాణాన్ని సౌదీ అరేబియా విజన్ 2030లో భాగంగా చేర్చాలని డిమాండ్ చేశారు. దీనివల్ల పర్యాటక రంగం అభివృద్ధిచెందుతుందని, భారత ప్రభుత్వం దౌత్య సంబంధాలను ఉపయోగించి, సమాధులను పునర్నిర్మా ణం కోసం సౌదీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు కోరారు.

సౌదీ ప్రభుత్వం అనుమతిస్తే సమాధు లను పునర్నిర్మించటానికి తమ ఆర్గనైజేషన్ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ ఆర్గనైజేషన్ పోరాటం సాగిస్తుందని, ప్రతి ముస్లిం ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు ముస్లిం నేతలు పాల్గొన్నారు.

పాటిగడ్డలో ఈస్టర్ వేడుకలు

బేగంపేట ఏప్రిల్ 5, ప్రభాతవార్త : పాటిగడ్డలోని యేసు క్రీస్తు ప్రార్ధనా మందిరంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. కోట నీలిమ, విశాల్‌సుధాంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ యేసు క్రీస్తు సమాజానికి సేవ చేయాలనే భావాన్ని చాటి చెప్పారన్నారు. ఈ సంద ర్భంగా నీలిమ కాంగ్రెస్ నాయకులు విశాల్‌తో కల్సి మహిళలకు చీరెలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రవికిరణ్ ప్రార్ధనలు చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈస్టర్ వేడుకలకు హాజరై క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు మళ్లీ జన్మించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ మ్యాథ్యూస్, సెక్రటరి చక్రధర్, స్థానిక నేతలు రాములు చౌహాన్, ఆంటోని దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటిజం అవగాహన నడక

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: ఆటిజం వ్యాధిని ముందస్తుగానే గుర్తిస్తే ఆ పిల్లలకు మంచి శిక్షణతోపాటు మెరుగైన వైద్యం అందించి మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందని దివీస్ ల్యాబో రేటరీస్ ఎండి డాక్టర్ మురళి కృష్ణ దివి అన్నారు. ఆటిజం అవగాహన నెలలో భాగంగా బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు వద్ద ఆయన ఆటిజం అవగాహన నడకను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 300మందికిపైగా దివీస్ ల్యాబరేటరీస్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ దివి మాట్లాడుతూ ప్రతియేటా 100 మంది చిన్నారుల్లో ఒకరు ఆటిజం బారిన పడుతున్నారని తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతియేటా అవగాహన కార్యక్రమాలతో పాటు అవగాహన నడకలను నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో సంస్థ ఈడీ ఎన్. వి. రమణ, డైరెక్టర్ నీలిమా ప్రసాద్ దివి, ఎల్. కిషోర్‌బాబు, ఎల్. రమేష్‌బాబు, డి. మధుబాబు, కె. సుబ్బారావు, మను జాస్తి, బి. వర ప్రసాద్, డాక్టర్ ప్రమోద్, ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీదివ్య నాగ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు

జీడిమెట్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : 131వ డివిజన్ పద్మనగర్ ఫేస్–2 లోని శ్రీదివ్య నాగ సాయిబాబా ఆలయ 10వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకలకు శాసనసభ్యులు కేపీ వివేకానంద్ హాజరై కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు జాలిగం రాకేష్‌తో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై చర్చించడంతో పాటు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆదేశాల మేరకు ఆదివారం నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌ఓసీ పంపిణీ కార్యక్రమంలో రూ. 2 లక్షల విలువైన ఆర్థిక సహాయం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుంట సిద్దిరాములు, గంధం సుధాకర్ గౌడ్, బచ్చ జ్ఞానేశ్వర్, పోగు సమ్మయ్య, నేత కాలే గణేష్, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అరుణ రెడ్డి, నదీమ్, రాయ్ బాలమల్లేష్, చంద్రశేఖర్‌రెడ్డి, బలరాం, జయం చారి, సృజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర సమయంలో ఆర్థిక భరోసా లభిస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

గణేష్ ఆలయంలో పూజలు...

గన్‌ఫౌండ్రి, ఏప్రిల్ 5 ప్రభాతవార్త: సంకష్టచతుర్దిన్ని పురస్కరించుకుని ఆదివారం గణేష్ ఆలయంలో సిసిఎంఎఫ్, ఎస్‌సిఆర్ రైల్వేస్ అధికారి సాంబశివరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎస్. ప్రభాకర్‌యాదవ్, బోర్డుసభ్యులు పిల్లి మాణిక్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జెఏసి దేవా దాశాఖ అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి శాలువ కప్పి సన్మానించి ప్రసాదా లను అందచేశారు. ఆలయ అర్చకులు అతిథులను మంత్రోచ్ఛరణ జరిపి ఆశ్వీరవచనాలు అందచేశారు. కార్యక్రమంలో వేణుగోపాల్, రైల్వే ఇన్‌స్పెక్టర్ రమణరావు, రైల్వే అధికారి వామన్‌రావు, రాజేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్

చార్మినార్, ఏప్రిల్ 5 ప్రభాతవార్త : పాతబస్తీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ అన్నారు. బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గం ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి కో ఆర్డినేటర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన బూత్ లెవెల్ ఆఫీసర్ ప్రాధాన్యత వారి అవసరాన్ని వివరించి, తొందర్లోనే బిఎల్‌ఏలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇక్బాల్, డిసిసి ఉపా ధ్యక్షులు టి. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శులు నీవన్, గులాం మహ్మద్, అధికార ప్రతినిధి జాకేర్ హుస్సేన్, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ఇబ్రహీం, జహంగీర్, షాబుద్దీన్, నసీర్, ఫరూఖ్, నజీర్ ఖాన్, జ్యోతి, శారదా, హమీదుద్దీన్, గణేష్, షరీఫ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అల్లం భాస్కర్

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MEDCHAL
E.P. No. 212 of 2022
Between:
O. Surya Narayana Raju ...Decree Holder
AND
N. Sugunavathi & another ...Judgment Debtors
NOTICE
To,
N.H.R. Madhavi, D/o N.H. Rao, aged about 75 years, Occ: Retd. Employee, R/o [illegible], House No. [illegible], Temple Alwal, Secunderabad-500010, presently R/o [illegible], New Delhi-110016 ...Judgment Debtor No. 2
Please take notice that the above named Decree Holder filed the above said EP against you for Execution of Sale Deed and the said E.P. No. 212 of 2022 is posted on [illegible] for your appearance and answer.
Therefore you are hereby requested to appear in the above said E.P. proceedings either in person or through an advocate on [illegible] at 10:30 A.M. before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.
//BY ORDER OF HON'BLE COURT//
Sd/- TUBHADAPU SUBBA RAO, Advocate
[illegible], Chandra Nagar, Chintal, Hyderabad-500054. Ph: [illegible]
Counsel for the Decree Holder

IN THE HON'BLE COURT OF V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
I.A. No. [illegible]
in
O.S. No. [illegible]
Between:
[illegible] Begum, W/o Late [illegible] Khan, [illegible] ...Petitioner/Proposed Defendant
And
1) The Commercial & Industrial Finance Ltd. Represented by its Director Mr. [illegible] Chand, [illegible], Hyderabad ...Respondent/Plaintiff
2) [illegible] Khan, [illegible]
3) Sayeeda Begum
4) Abdul Rahman Khan
5) [illegible] Begum
6) [illegible] Begum ...Respondents/Defendants
To
The Commercial & Industrial Finance Ltd. Represented by its Director Mr. [illegible], Hyderabad ...Respondent/Plaintiff
Whereas the aforesaid Petitioner has filed [illegible] before the Hon'ble Court. Notice ordered [illegible]. You are hereby directed to appear before the Court on [illegible] at 10:30 am personally or through the counsel, failing which the case shall be heard and decided in your absence.
Mr. E. NAGARAJAN, ADVOCATE, SUPREME COURT OF INDIA
[illegible], GE Block, [illegible], VUDA COLONY, MADHURAWADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH
Mobile No. [illegible]

IN THE HON'BLE COURT OF V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD
I.A. No. [illegible]
in
O.S. No. [illegible]
Between:
[illegible] Begum, W/o Late [illegible] Khan, [illegible], Hyderabad ...Petitioner/Proposed Defendant
And
1) The Commercial & Industrial Finance Ltd. Represented by its Director Mr. [illegible] Chand, [illegible], Hyderabad ...Respondent/Plaintiff
2) [illegible] Khan, [illegible]
3) Sayeeda Begum
4) Abdul Rahman Khan
5) [illegible] Begum
6) [illegible] Begum ...Respondents/Defendants
To
The Commercial & Industrial Finance Ltd. Represented by its Director Mr. [illegible], Hyderabad ...Respondent/Plaintiff
Whereas the aforesaid Petitioner has filed [illegible] before the Hon'ble Court. Notice ordered [illegible]. You are hereby directed to appear before the Court on [illegible] at 10:30 am personally or through the counsel, failing which the case shall be heard and decided in your absence.
Mr. E. NAGARAJAN, ADVOCATE, SUPREME COURT OF INDIA
The [illegible] Apartment, GE Block, [illegible], VUDA COLONY, MADHURAWADA, VISAKHAPATNAM, ANDHRA PRADESH
Mobile No. [illegible]

నివాళ్ళుఅర్పిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ప్రమాణం చేస్తున్న సుధాకర్‌గౌడ్, అరుణ్‌కుమార్

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు.

బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల ,మడికట్టు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు

కడ్మూరు గ్రామంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు,తదితరులు

చేవెళ్లలోని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని అయన విగ్రహానికి పూల మాలలు వెసి నివాళులర్పించిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదద్య

బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ళు అర్పిస్తున్న చైర్మన్ తదితరులు


ఘట్‌కేసర్‌లో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మల్లేశ తదితరులు

జగ్జీవన్ రామ్ ఆశయాలు స్ఫూర్తిగా ముందుకు సాగాలి

-కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి అర్బన్,ఏప్రిల్5,ప్రభాతవార్త: డా.బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు స్పూర్తిగా ముందుకు సాగాలని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో ఆదివారం నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ ప్రారంభ దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సేవలందించి, అనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని గుర్తుచేశారు.దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాల అభివృద్ధికి, రిజర్వేషన్ల అమలుకు బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని తెలి పారు.కార్మిక, వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని ఆయనను కొని యాడుతూ, ఆయన ఆశయాల సాధన కోసం అంద రూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట్ మండలంలో

మోమిన్‌పేట్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాత, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 119వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆ మహనీయుని జయంతిని పురస్కరించుకొని ఆదివారం మోమిన్‌పేట్ మండల కేంద్రంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు, చిన్న కోల్కుంద గ్రామ మాజీ సర్పంచ్ కొనింటి సురేష్‌లు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంతో పాటు, సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల సాధనకు నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు. కులరహిత సమాజం కోసం జీవితాంతం కృషి చేసి, బడుగు బలహీన వర్గాల ఆదర్శ నాయకుడిగా ఆయన నిలిచారని వారు తెలిపారు. బాబు జగ్జీవన్‌రామ్ 1908వ సంవత్సరంలో బీహార్ రాష్ట్రంలోని ఒక పేద కుటుంబంలో జన్మించి, అంచెలంచెలుగా ఎదిగి దేశ అత్యున్నత పదవులను అధిష్టించిన మహనీయుడని కొనియాడారు. చిన్నతనం నుంచే సమాజంలో ఉన్న కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఆయన, విద్యనే ఆయుధంగా చేసుకొని అన్యాయాలపై పోరాడారని పేర్కొన్నారు. స్వతంత్ర భారత తొలి క్యాబినెట్‌లో అతిచిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బాబు జగ్జీవన్‌రామ్ గారు, కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలను అమలు చేసినట్లు సురేష్ వివరించారు. బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఒక తెరిచిన పాఠశాల వంటిదని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని వారన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించడం మనందరి బాధ్యత అని పిలుపినిచ్చారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశ సమగ్రతకు కృషి చేయడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొంటూ, మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మోమిన్‌పేట్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్, మోమిన్‌పేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సురేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ గౌడ్, దేవరంపల్లి సర్పంచ్ అశోక్, నాయకులు కే. సురేందర్, సామెల్, రాజు, రవి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో ...

షాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : ప్రముఖ సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను షాబాద్ మండ లంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి సభ్యులు తమ్మలి రవీందర్ జడల రాజేందర్ రాపోలు నర్సింలు వెంకట్ యాదవ్ రమేష్ యాదవ్ రాహుల్ అశోక్ తదితరులు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొనియాడారు. అదేవిధంగా మండలంలోని నాగర్ గూడలో పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, నాగర్ గూడా సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్, తాళ్లపల్లి సర్పంచ్ స్వాతి మాణిక్యం గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు ఈగ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెంటయ్య ,నాయకులు అత్తిలి శ్రీనివాస్ రెడ్డి ,గడ్డ వెంకటరెడ్డి, కావలి శ్రీరాములు ,శేఖర్, రఫీక్, ఎండి జహంగీర్ ,సత్యం ,బాలు, నరసింహులు, పరమేశ్వర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల మండలంలో

చేవెళ్ల, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : చేవెళ్ల మండలంలోని మడికట్టు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు, నివాళి సభలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవితం, సేవలు, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి ప్రసంగాలు నిర్వహించారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ న్యాలట గోవర్ధన్, వార్డు మెంబర్ కంకంటి మల్లేష్,మాజీ ఉప సర్పంచ్ రామస్వామి జయలత బాల్ రెడ్డి, న్యాలట అశోక్, న్యాలట నగేష్, విష్ణు వర్ధన్ రెడ్డి, డీ జగన్, యన్ గణేష్, డి, జశ్వంత్, డి బాలకృష్ణ, మైపాల్ రెడ్డి, నక్క సురేష్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు కృషి చేయాలి

పూడూరు, ఏప్రిల్ 5, ప్రభాతవార్త ; కులరహిత సమసమాజంకోసం కృషిచేసిన బాబు జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిపిసిఎస్ మాజీ డైరెక్టర్ ఎం సురేష్,బిఆర్ఎస్ మండల పార్టీ నాయకుడు అమీర్‌అలీ పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమర యోధుడు,సంఘ సంస్కర్త,మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతీ సందర్భంగా ఆదివారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు బస్‌స్టాండ్ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడలేని కులవ్యవస్థ భారతదేశంలో ఉండేదని దాని నిర్మూలనకోసం బాబు జగ్జీవన్ రామ్,ఎంతోకృషిచేశారని గుర్తుచేశారు. గ్రామాల్లోని యువత సమసమాజ స్థాపనకోసం కృషిచేసిన బాబు జగ్జీవన్‌రామ్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కె రాములు,వెంకటయ్య,నసీర్,శ్రీహారిచారి, రాములు,యాదయ్య,కుమార్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవల చిరస్మరణీయం

-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి

చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త: బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవల చిరస్మరణీయమని, ఈయన జీవితం ప్రతి ఒక్కరికి స్పూర్తి దాయకమని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని అయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం, రైతుల సంక్షేమం కోసం దేశ ఆర్థికాభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన మహాగొప్ప నాయకుడన్నారు. స్వాతంత్ర్య సమరయోదుడు, సంఘ సంస్కర్త రాజకీయ వెత్తగా ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేవన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు పనిచేసిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,వైస్ చైర్మన్ రాము గౌడ్,కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి,మండళి కళ్యాణి యాదగిరి, మద్దేల శ్రీనివాస్,క్రిష్ణానాయక్,అత్తెల్లి మనిషా, బిజెపి నాయకులు డాక్టర్ వైభవ్‌రెడ్డి,అత్తెల్లి అనంద రెడ్డి,శంకర్‌గౌడ్,ఆగిరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి,గంగి యాదయ్య, జంగారెడ్డి, మంగళి యాదగిరి, సంఘం నాయకులు కొజ్జంకి యాదయ్య, కొజ్జంకి సుదర్శన్, కందాడ మాణిక్యం, పొట్ట నర్సింలు, అశోక్, కందావాడ బాల్‌రాజ్, సిద్ది రాజు, ఆశోక్, సిద్ది నవీన్,గంగి అభి,ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో

కొడంగల్,ఏప్రిల్ 5,ప్రభాతవార్త: బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు జూనియర్ కృష్ణంరాజు,యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమేష్‌బాబు అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బాబు జగ్జీవన్ రామ్ అందరికి ఆదర్శ ప్రాయుడని,నాటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంలో అనేక మంత్రిత్వ శాఖలకు మంత్రిగా వ్యవహరించి ప్రధానంగా వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి నూతన వ్యవసాయ పద్దతులు కొనసాగేలా చట్టాలు రూపొం దించారని,అలాగే అంటరానితనం పూర్తిగా నిర్మూలన చేయడానికి చిన్న వయస్సు నుండే కృషి చేసి ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని,ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడువాలని వారి ఆశయ సాధనకు కృషి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.అశోక్,ఆనందం,చిన్నయ్య,వెంకటయ్య,రవి,లక్ష్మణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లిలో

శంకర్‌పల్లి, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : శంకర్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర సమర యోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యత, మరియు సోదరభావం పెంపొందించుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ మేనేజర్ వి అంజన్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

తలకొండపల్లిలో

తలకొండపల్లి ఏప్రిల్ 5, ప్రభాతవార్త: తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవనం ఆవరణంలో ఎమ్మార్పీఎస్, కుల సంఘాలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో అతని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఆమోదం కోసం బాబు జగ్జీవన్ రావు ఎంతో కృషి చేశాడని, నిరుపేద స్థాయి నుంచి దాని వరకు ఎదిగాడని, ఎంతోమందికి భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం జగ్జీవన్ రావును మరిచారని ఇప్పటికైనా అతనికి భారతరత్న ఎంతోమందికి భారతరత్న ఇచ్చిన ప్రభుత్వం జగ్జీవన్ రావును మరిచారని ఇప్పటికైనా అతనికి భారతరత్న బిరుదు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ, మాజీ ఎంపీపీ లక్ష్మీ ర్రదేవి రఘురాములు, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ, జిల్లా దళిత నాయకులు డేవిడ్, నాయకులు పోతుగంటి, శ్రీకాంత్, యాదయ్య, నరేందర్ గౌడ్, నారాయణ రమేషు మల్లేష్ పాండు యాదవ్ మల్లేశ్వరి జంగయ్య శ్రీశైలం జయ కుమార్ మల్లేష్ నాగరాజు రాములు, సుధాకర్, తదితరులున్నారు.

బడుగు, బలహీనవర్గాల జనోద్ధరణకు జగ్జీవన్‌రాం కృషి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: దళిత జనోద్ధరణకు స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం అందించిన సేవలు చిరస్మరణీయమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఎంఎంసి ఘట్‌కేసర్ డివిజన్ శివారెడ్డిగూడ-సర్దార్‌పాపన్న చౌరస్తాలోని డానో కంపెనీ వద్ద ఆదివారం జరిగిన మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం 118వ జయంతిలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుధీర్‌రెడ్డిలతో పాటు డిసిసి ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాబుజగ్జీవన్‌రాం ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఎస్‌సీలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎదులాబాద్ డివిజన్ లింగాపూర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాళలు వేసి నివాళులు అర్పించారు.

స్వేచ్ఛ, సమానత్వంతోనే దేశాభివృద్ధి

ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారానే బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు వచ్చి పదవులు సిద్దించాయని బీబీనగర్ మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 260వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిపి సుధాకర్‌గౌడ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ 60 దేశాల రాజ్యాంగాలను చదివి భారతదేశ వర్ణ వ్యవస్థని, కులవ్యవస్థను దృష్టిలో పెట్టుకొని దేశ స్థితిగతుల కారణంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. పిబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త మీసాల అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్ అంబేద్కర్ అందించిన సేవలను, పోరాటాలను తెలియజేస్తూ ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ ఉపప్రధానమంత్రి బాబుజగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. అరుణ్‌కుమార్ ఈసందర్భంగా జగ్జీవన్‌రాం జీవితచరిత్రను వివరించారు.

కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

చౌడపూర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఆదివారం చౌడపూర్ ఊట కుంట దగ్గర వెలసిన కట్టమైసమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. దాతల సహాయంతో త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి , విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను చేపడతామని గ్రామ పెద్దలు తెలిపారు.గ్రామ సర్పంచ్ నవీన్ కుమార్ , ఉప సర్పంచ్ రాజు , శ్రీనివాస్ రెడ్డి , శ్రవణ్,ఉమాపతిరెడ్డి, పాలనర్సింలు,శ్రీనివాస్,వెంకటేష్, కృష్ణయ్య , యువకులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం దోహదం

ఘట్‌కేసర్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: వేసవికాలంలో బాటసారుల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని ఘట్‌కేసర్ మాజజీ జడ్పీటీసీ సభ్యులు సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ పాపన్న చౌరస్తాలో లాల్‌బహూదూర్ స్మారక యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. యూత్ ప్రధాన కార్యదర్శి బచ్చు నగేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బాటసారులకు చల్లటి మజ్జిగను అందజేసి దాహర్తి తీర్చారు. వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రాంరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో లాల్‌బహదూర్‌స్మారక యువజన సంఘం అధ్యక్షులు సి.బ్రహ్మం, గౌరవ పోషకులు సింగిరెడ్డి రాంరెడ్డి, గౌరవ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, సలహాదారులు మారం లక్ష్మారెడ్డి, సభ్యులు కృష్ణారెడ్డి, కోవ యాదగిరి, రాంమోహన్, బోగ అర్జున్, రేసు లక్ష్మారెడ్డి, నోముల నవీన్‌ప్రకాష్, కుమార్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

శామీర్‌పేట, ఏప్రిల్ 5, ప్రభాతవార్త:శామీర్‌పేటలో రాజీవ్‌రహదారిన జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి (65) మృతిచెందారు. ఆదివారం సాయంత్రం శామీర్‌పేటలో రోడ్డు ప్రమాదం జరిగింది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేటలో ఎంఆర్ చాయ్ టీ పాయింట్ సమీపంలో రోడ్డును దాటుతున్న సమయంలో ఆర్టీసి బస్సు అతన్ని ఢీకొనటంతో తలకు తీవ్రగాయాలు అయి అక్కడే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట నుంచి అలియాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్టీసి బస్సు నెంబరు (టిఎస్07యుబి6177గలది)ఆ గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతున్న సమయంలో ఆ బస్సు ఢీకొనటంతో ఆయన మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తి తలకు తీవ్రగాయాలు కావటం, కాళ్లపై క్రష్ కావటంతో ఆ సంఘటన స్థలంలోనే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలియలేదని, గుర్తింపు కోసం చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలిస్తే శామీర్‌పేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రానైట్ రాయిని అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

హనుమాన్ దేవాలయానికి విరాళం

జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 5,(ప్రభాతవార్త): జిల్లెడ్ చౌదరిగూడెం మండలం వీరన్నపేట గ్రామంలోని నూతనంగా నిర్మాస్తున్న ఆంజనేయస్వామి దేవాలయానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయయాదవ్ విరాళం అందజేశారు. గ్రామస్తుల విన్నపం మేరకు దేవాలయ నిర్మాణానికి దాదాపు నాలుగు లక్షల విలువ గల గ్రానేటు రాయిని విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం గ్రానైట్ రాయిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీరన్నపేట గ్రామానికి చేరవేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎప్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యాద్ హఫీజ్, గ్రామ సర్పంచ్ సుమలత వెంకట్రాములు, జహంగీర్, సలీం,జిల్లేళ్ల వెంకటేష్, రాములు, సత్యం గౌడ్, అమీర్, ఆనంద్ గౌడ్, సోహెల్, మోతిలాల్ నాయక్, నర్సిములు, మంత్రి నర్సిములు,పరిగి శివ, గవిండ్ల శేఖర్, తాండ్ర లక్ష్మయ్య, శివ, రమేష్, చంద్రబాబు,గణపురం నరసింహులు జగదీష్ , గౌస్, మాన్నయ్య, బోలరాజు, బాలరాజ్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటే సిరులున్నట్లే

పిట్టి ఇంజనీరింగ్ పరిశ్రమ సిఎండి శరత్ పిట్టి

పిట్టి పరిశ్రమలో జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీఎం డి.

నందిగామ, ఏప్రిల్ 5, ప్రభాతవార్త: ఆరోగ్యమే మహాభాగ్యమని , ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించుకోగలమని పిట్టి ఇంజనీరింగ్ సిఎండి శరత్ పిట్టి అన్నారు. నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ పరిధిలోని పిట్టి ఇంజనీరింగ్ పరిశ్రమలో ఆదివారం బద్రీవిశాల్ పన్నాలల్ పిట్టి ట్రస్ట్ మరియు అగర్వాల్ సేవ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిట్టి ఇంజనీరింగ్ పరిశ్రమ సీఎండీ శరత్ బి పిట్టి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్మికులు కుటుంబ సభ్యులతో సమానమని, కార్మికులు బాగుంటేనే దేశాభివృద్ధి జరుగుతుందని, గత కొన్ని సంవత్సరాలనుండి పిట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం తీసిపోని రీతిలో వైద్యం అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, పిట్టి ఇంజనీరింగ్ ప్లాంట్ జీఎమ్ వెంకటరమణ, నాగిరెడ్డి, హెచ్ఆర్ జీఎమ్ శ్రీనివాస్, అర్కాదిప్, ఏజీఎమ్ శ్రీనివాస్ రావు, హెచ్ఆర్ రంజిత్, మధు, మహేష్, ప్రభాకర్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ నాయకులు

ముదిరాజ్‌లకు రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలి..

రంగారెడ్డిఅర్బన్,ఏప్రిల్5,ప్రభాతవార్త: ముదిరాజ్ రిజర్వేష్లను పెంచి రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలని కోరుతూ తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగాల సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తుక్కుగూడలోని ముదిరాజ్ భవన్‌లో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.రాష్ట్రం,జిల్లా నలుమూలల నుండి వివిధ శాఖలకు చెందిన ముదిరాజ్ ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరై పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ముదిరాజ్ వర్గానికి ప్రస్తుతం ఉన్న బిసి డి వర్గీకరణను బిసి ఎగా మార్చాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.అలాగే రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ముదిరాజ్‌లకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ ఉద్యోగులు ఐక్యంగా పనిచేసి అన్ని రాజకీయ పార్టీల వద్ద తమ హక్కులను సాధించుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాయిళ్ళ ధనరాజ్ ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి రాజమోని మహేశ్వర్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాములు ముదిరాజ్, జిల్లా కోశాధికారి సప్పిడి మహేష్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిల బాలకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాల్వ విష్ణువర్ధన్ ముదిరాజ్, టీజీటీఏ అధ్యక్షుడు డా. కొర్వి బాలకృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజమోణి రాజు ముదిరాజ్, తుక్కుగూడ మత్స్య సహకార సంఘం చైర్మన్ కుక్కల కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో హక్కులు సాధించుకుందాం..

షాబాద్, ఏప్రిల్ 5, ప్రభాతవార్త : కురుమలు ఐక్యమత్యంగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఉపాధ్యక్షులు రాపోలు నర్సింలు అన్నారు. కురుమ సంఘం మండల అధ్యక్షులు మద్దూరు పాండు కురుమ ఆధ్వర్యంలో మండలంలోని మల్లారెడ్డిగూడ గ్రామ అధ్యక్షునిగా రంగం ఆంజనేయులు కురుమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా పెదేటి సంజీవ కురుమ, రాపోలు రాజేందర్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా గడ్డమీద సత్యనారాయణ కురుమ, సలహాదారులుగా ఒగ్గు భీమయ్య కురుమ, కార్యదర్శిగా బుధారపు కుమార్ కోశాధికారిగా మీసాల రాజేందర్ కురుమ, కార్యదర్శిగా చట్టా రాఘవేందర్ కురుమను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు మల్లారెడ్డి కూడా ఉపసర్పంచ్ మాణిక్యం కురుమ మాజీ ఉపసర్పంచ్ రంగం శ్రీనివాసు మీసాల వెంకటయ్య వార్డు మెంబర్లు తెదేటి జంగయ్య మీసాల మహేందర్ జ్యోతి శ్రీకాంత్ అనూష గోపాల్ కవిత మల్లేష్ యాదయ్య రాపోలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.